www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక


మియాపూర్ హాఫీజ్ పేట్ లో

## విచ్చలవిడిగా ఐస్ క్రీమ్ దందా..!



3


హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 15 | మంగళవారం 13 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4




అణుబాంబుల పేరుతో ఎవరు

# బెదిరించలేరు

- ☐ భారతదేశం ఎటువంటి అణ్వస్త్ర బెదిరింపులను సహించదు
- ☐ ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం ఖచ్చితమైన, నిర్ణయాత్మక దాడిని ప్రారంభిస్తుంది
- ☐ ఆపరేషన్ సింధూర్ భారతదేశం బలం, సున్నితత్వం, సంకల్పానికి ప్రతీక
- ☐ మన ధైర్య సైనికులు అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించారు
- ☐ పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ తొలి ప్రసంగం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారతదేశం - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటిసారిగా దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని అన్నారు. పాకిస్తాన్‌ను హెచ్చరించడానికే కాకుండా, ఉగ్రవాదంపై భారతదేశం జీరో టాలరెన్స్ పాలసీని ప్రకటించడానికే ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. అణుబాంబుల పేరుతో ఎవరు కూడా బెదిరించలేరని, అలాంటి వారికి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. భారతదేశం ఎటువంటి అణ్వస్త్ర బెదిరింపులను సహించదు. భారతదేశం తన సొంత షరతులపై తగిన సమాధానం ఇస్తుంది. అణు బెదిరింపు ముసుగులో అభివృద్ధి చెందుతున్న ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం ఖచ్చితమైన, నిర్ణయాత్మక దాడిని ప్రారంభిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశం తన పౌరుల గుర్తింపు, భద్రతతో ముఖ్యంగా

2లో..



భారత్‌కు బలోచ్ లిబరేషన్

## ఆర్మీ కీలక సూచన

పాకిస్థాన్ ఊసరవెల్లి లాంటిది, దానిని నమ్మొద్దని విజ్ఞప్తి

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో సరిహద్దుల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది. రోజుల తరబడి వినిపించిన కాల్పుల మోతలు, బాంబు పేలుళ్ల శబ్దాలు ప్రస్తుతం వినిపించడం లేదు.

2లో..

## మార్కెట్లకు భారీ లాభాలు



కాల్పుల విరమణ ఒప్పందం ఎఫెక్ట్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య వారాంతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం దేశీయ స్టాక్ మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభం నుంచే సూచీలు భారీ లాభాలతో దూసుకెళ్లాయి. మదుపరుల సెంటిమెంట్ బలపడటంతో దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల పండుగ వాతావరణం నెలకొంది.

2లో..

చార్మినార్ వద్ద

## 109 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్




2లో..

హైదరాబాద్‌కు బ్రాండ్

## అంబాసిడర్లుగా మారండి

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌ని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, యాజమాన్యానికి ఆయన శుభాభినందనలు తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్




2



తిరిగి తెరుచుకున్న

## 32 విమానాశ్రయాలు

ప్రయాణికులు, సంస్థలకు ఊరట

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్- పాకిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని రోజులుగా మూసివేసిన 32 విమానాశ్రయాలను నేడు తిరిగి తెరిచినట్టు అధికార వర్గాలు వెల్లడిం చాయి. ఈ మేరకు విమానయాన కార్యకలాపాలను

2లో..

ముగిసిన భారత్-పాక్

# డీజీఎంవోల చర్చలు

- ☐ భారత్-పాకిస్థాన్ నాయకులు, సైనిక ఉన్నతాధికారుల మధ్య ప్రత్యక్ష సంభాషణల వ్యవస్థ
- ☐ 1971 యుద్ధం తర్వాత ఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య హాట్‌లైన్ ఏర్పాటు
- ☐ ఉద్రిక్తతలు తగ్గించడం, అపార్థాలు నివారించడం ప్రధాన లక్ష్యం
- ☐ భారత్ తరపున డీజీఎంఓ స్థాయి అధికారులు వినియోగం
- ☐ సురక్షిత మార్గాల ద్వారా నిరంతర పర్యవేక్షణలో సంభాషణలు




తొలిఅడుగు, న్యూఢిల్లీ : రెండు దేశాల మధ్య దౌత్య, సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు లేదా సరిహద్దుల్లో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు, ఇరు దేశాల నాయకులు లేదా సైనిక ఉన్నతాధికారులు నేరుగా మాట్లాడుకునేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ అందుబాటులో ఉంది. దీనినే 'హాట్‌లైన్'గా వ్యవహరిస్తారు. ముఖ్యంగా ఢిల్లీ-ఇస్లామాబాద్ (భారత్-పాకిస్థాన్) మధ్య ఉన్న హాట్‌లైన్, ఇరు దేశాల మధ్య అత్యవసర సమయాల్లో ప్రత్యక్ష సంభాషణలకు వీలు కల్పిస్తుంది. ఇవాళ ఇరు దేశాల డీజీఎంఓలు ఈ హాట్‌లైన్ ద్వారానే చర్చలు జరిపారు.
అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం, 1971లో భారత్-పాక్ యుద్ధం ముగిసిన తర్వాత ఈ హాట్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ మార్గం ద్వారా ఢిల్లీలోని సెక్రటేరియట్ భవనం ద్వారా ఇస్లామాబాద్‌లోని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) అనుసంధానమై ఉంటుంది. అయితే, ఇరు దేశాల అగ్ర నాయకత్వం కంటే ఎక్కువగా సైనిక ఉన్నతాధికారులు, ప్రత్యేకించి డీజీఎంఓలు దీనిని ఉపయోగించే సందర్భాలు ఉన్నాయి, అయినప్పటికీ దీని వినియోగం చాలా అరుదుగా జరుగుతుందని తెలుస్తోంది.

– సైనిక హాట్‌లైన్‌ల ప్రాముఖ్యత

సాధారణంగా, రెండు దేశాల సైనిక దళాలు లేదా రక్షణ శాఖల మధ్య సురక్షితమైన, ప్రత్యక్ష సంభాషణల కోసం సైనిక

2లో..

## 22 గోదాములు దగ్ధం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో 22 గోదాములు కాలిపోయిన ఘటన మహారాష్ట్రలోని థానే జిల్లాలో చోటుచేసుకుంది. జాతీయ మీడియాల కథనాల ప్రకారం. సోమవారం ఉదయం భివండీలో ఉన్న రిచ్ ల్యాండ్ కాంపౌండ్ వద్ద

2లో..

# 22 గోదాములు దగ్ధం?

మొదటిపేజీ తరువాయి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఇవి కాస్తా చుట్టు పక్కల ఉన్న గోదాములలోకి వ్యాపించాయి. దీంతో అక్కడున్న సుమారు 22 గోదాములు ఈ మంటల్లో కాలిపోయినట్టు తెలుస్తోంది. మంటలు భారీగా ఎగిసి పడి పెద్దమొత్తంలో పొగలు వెలువడడంతో ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలను ప్రారంభించారు. సుమారు నాలుగు నుంచి ఐదు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆ గోదాములలో రసాయణాలు వంటివి ఉండటం వల్ల మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి. దీంతో మంటలను అదుపు చేయడం అగ్నిమాపక సిబ్బందికి సవాల్‌గా మారింది. ఘటనా స్థలం నుంచి భారీగా వెలువడుతున్న పొగ పరిసర ప్రాంతాలను కమ్మేసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం భయానక వాతావరణం నెలకొంది. అయితే అక్కడ తగలబడిన గోదాములలో పెద్ద మొత్తంలో రసాయనాలు, ప్రింటింగ్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆరోగ్య సంబంధిత ప్రోటీన్ ఫుడ్ పౌడర్లు, సౌందర్య సాధనాలు, బట్టలు, బూట్లు, మండప అలంకరణ వస్తువులు, ఫర్నిచర్ వంటివి ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో భారీ మొత్తంలో ఆస్తి నష్టం జరిగినట్టు తెలుస్తుందగా.. ప్రాణ నష్టం ఏదైనా జరిగిందా అనే దానిపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాలేదు.

# భారత్‌కు బలోచ్ లిబరేషన్ ఆర్మీ కీలక సూచన

మొదటిపేజీ తరువాయి అయితే, ఈ ప్రశాంతత తాత్కాలికమేనని, పాకిస్థాన్ ను నమ్మొద్దని బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పరోక్షంగా భారత్ కు సూచించింది. పాక్ ఊసరవెల్లిలాంటిదని, దాని మాటలను నమ్మవద్దని పేర్కొంది. భారత సైన్యం ధాటికి తట్టుకోలేక, సైనిక ఘర్షణను ఆపేందుకు పాకిస్థాన్ తాత్కాలిక యుద్ధ వ్యూహంగా ఈ శాంతి, సోదరభావం ప్రవచనాలు చెబుతోందని మండిపడింది. కాల్పుల విరమణ ఒక మోసమని, తాత్కాలికమేనని బీఎల్ఏ పేర్కొంది. తనపై వస్తున్న ఆరోపణలపైనా బీఎల్ఏ స్పందించింది. విదేశీ మద్దతున్న పార్టీ అంటూ వస్తోన్న విమర్శలను తోసిపుచ్చింది. "ప్రస్తుతం బలూచిస్థాన్ ప్రాంతానికి సంబంధించి సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో మాకు సరైన స్థానం ఉంది. భవిష్యత్తులోనూ ఉంటుంది. మేమేమీ కీలుబొమ్మలం కాదు, ఏం చరిగినా మౌనంగా చూస్తూ ఉండిపోము. బలూచిస్థాన్ లో మా పాత్ర ఏమిటనే దానిపై మాకు పూర్తి స్పష్టత ఉంది" అని వెల్లడించింది. పాకిస్థాన్ భూభాగంలోని బలూచిస్థాన్ లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ ఎడారి వాతావరణం కారణంగా అది అత్యంత వెనుకబడి ఉంది. పాక్ ఖజానాకు గణనీయమైన ఆదాయం ఇక్కడి నుంచే వస్తున్నప్పటికీ బలూచిస్థాన్ అభివృద్ధి విషయంలో పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో వేర్పాటువాదం పురుడు పోసుకుంది. ప్రత్యేక బలూచిస్థాన్ కోసం స్థానికులు దశాబ్దాలుగా సాయుధ పోరాటం చేస్తున్నారు.

# ముగిసిన భారత్-పాక్ డీజీఎంవోల చర్చలు..

మొదటిపేజీ తరువాయి హాట్‌లైన్‌లను ఏర్పాటు చేస్తారు. సరిహద్దు ప్రాంతాలు, గగనతలం వంటి సున్నితమైన ప్రదేశాలలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, ప్రతిష్టంభనలను నివారించడానికి, అపార్థాలను తొలగించడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగినప్పుడు, పొరపాటున పౌరులు లేదా సైనికులు సరిహద్దు దాటినప్పుడు, అనుకోని సైనిక కదలికలు చోటుచేసుకున్నప్పుడు తక్షణమే సంప్రదించుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఈ హాట్‌లైన్ ద్వారా జరిగే సంభాషణలలో సాధారణంగా సీనియర్ సైనిక అధికారులు పాల్గొంటారు. భారత్ విషయానికొస్తే, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారి ఈ బాధ్యతలను నిర్వర్తిస్తారు. ఈ సంభాషణలు అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ల ద్వారా జరుగుతాయి మరియు వీటిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. కాల్పుల విరమణ ఉల్లంఘనలను పరిష్కరించడం, ఉద్రిక్తతలను తగ్గించడం, ఇరుపక్షాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు చేపట్టడం, పౌరులకు సంబంధించిన విషయాల్లో సమన్వయం చేసుకోవడం వంటివి హాట్‌లైన్ సంభాషణల ముఖ్య ఉద్దేశ్యాలుగా ఉన్నాయి.



# మార్కెట్లకు భారీ లాభాలు


మొదటిపేజీ తరువాయి సోమవారం ఉదయం 10:30 గంటల సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 2254.45 పాయింట్లు పెరిగి 81,708.92 వద్దకు చేరింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 694.65 పాయింట్ల లాభంతో 24,702.65 వద్ద ట్రేడ్ అయింది. ఈ భారీ ర్యాలీతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) దాదాపు 12 లక్షల కోట్ల రూపాయలు పెరిగింది. నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర కాల్పుల అనంతరం కుదిరిన ఈ తాత్కాలిక ఒప్పందం పాకిస్థాన్ ప్రధాన స్టాక్ సూచీపై కూడా సానుకూల ప్రభావం చూపింది. అక్కడి మార్కెట్ సోమవారం ప్రారంభంలోనే 9 శాతానికి పైగా లాభపడింది. దేశీయ మార్కెట్లలోని బ్రాడర్ సూచీలు సైతం ఇదే సానుకూల ధోరణిని కనబరిచాయి. ముఖ్యంగా అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి కీలక షేర్లు దాదాపు 4 శాతం లాభాలతో ట్రేడింగ్‌లో ముందున్నాయి. వెల్త్‌మిల్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీ స్ట్రాటజీ డైరెక్టర్ క్రాంతి బాతిని ఈ ప్రస్తుత ర్యాలీకి పలు సానుకూల పరిణామాలు దోహదపడ్డాయని తెలిపారు. "భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడం అనే అత్యంత సానుకూల వార్త భారత మార్కెట్లకు ఊతమిచ్చింది" అని ఆయన అన్నారు. "అంతర్జాతీయ మార్కెట్ల నుంచి కూడా సానుకూల సంకేతాలు వస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు బాగా పురోగమిస్తున్నాయి. దీంతో భారత మార్కెట్లు బలంగా పుంజుకున్నాయి" అని బాతిని వివరించారు. మార్కెట్‌లో అస్థిరత కూడా గణనీయంగా తగ్గిందని, విక్స్ సూచీ ప్రస్తుతం నియంత్రణలో ఉంటూ 20 కంటే తక్కువగా ట్రేడ్ అవుతోందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు కూడా ఎలాంటి ప్రతికూలతలను ఇవ్వకపోవడం మార్కెట్ జోరును కొనసాగించడానికి సహాయపడిందని ఆయన తెలిపారు. "ఈ సూచికలన్నీ భారత మార్కెట్లకు సానుకూల ఊపునిచ్చాయి, లాభాలు నిలకడగా కొనసాగుతున్నాయి" అని బాతిని పేర్కొన్నారు.

# అణుబాంబుల పేరుతో ఎవరు బెదిరించలేరు

మొదటిపేజీ తరువాయి ఇప్పుడు కూడా వెనుకాడదని మోదీ స్పష్టం చేశారు. దేశాన్ని కుదిపేసిన పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ ప్రసంగించడం ఇదే తొలిసారి. ఆపరేషన్ సింధూర్ కేవలం ఒక సైనిక చర్య కాదని, న్యాయం వాగ్దానాన్ని నెరవేర్చడానికి ఒక చారిత్రాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఇది కేవలం ప్రతీకార దాడి మాత్రమే కాదని, ఉగ్రవాదంపై కొత్త వ్యూహాత్మక ఆలోచన, నిర్ణయాత్మక చర్యకు నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు.

ఆపరేషన్ సింధూర్ భారతదేశం బలం, సున్నితత్వం, సంకల్పానికి ప్రతీక అని అన్నారు. దీనిని భారతదేశపు కుమార్తెల గౌరవం కోసం జరిగిన నిర్ణయాత్మక యుద్ధంగా మోదీ అభివర్ణించారు. మన ధైర్య సైనికులు అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించారని కూడా ఆయన అన్నారు. ధైర్యాన్ని దేశంలోని ప్రతి తల్లి, సోదరి, కుమార్తెకు అంకితం చేస్తున్నాను అని ప్రధాని మోదీ అన్నారు. ఆయన ప్రకటన పాకిస్తాన్ కు ప్రత్యక్ష సందేశం మాత్రమే కాదు, ఉగ్రవాదంపై భారతదేశం మారుతున్న విధానాన్ని కూడా సూచిస్తుంది.

మోదీ పాకిస్తాన్‌ను స్పష్టమైన మాటలలో హెచ్చరించారు. పాక్ బతకాలంటే ఉగ్రవాద నిర్మాణాన్ని నాశనం చేయాలి. లేకపోతే పాకిస్తాన్ ఇతరులకు వ్యాపింపజేస్తున్న విషంలో మునిగిపోతుంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారికి, ఉగ్రవాదాన్ని అమలు చేసేవారిని భారత్ సహించదన్నారు. అణు బ్లాక్‌మెయిలింగ్ లేదా యుద్ధ బెదిరింపులు ఇకపై భారతదేశాన్ని భయపెట్టవు. దాడి జరిగితే, ప్రతిస్పందన ఉంటుంది.. అది కూడా రెట్టింపు స్థాయిలో తమ చర్యలు ఉంటాయన్నారు.



# తిరిగి తెరుచుకున్న 32 విమానాశ్రయాలు

మొదటిపేజీ తరువాయి పునరుద్ధరిస్తూ సంబంధిత అధికారులు నోటీస్ టు ఎయిర్‌మెన్ (నోటామ్) జారీ చేశారు. కొన్ని రోజుల పాటు నిలిచిపోయిన విమాన సేవలు ఈ నిర్ణయంతో తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా ఈ విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసిన విషయం విదితమే. ముఖ్యంగా పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న అమృత్‌సర్ వంటి విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా కనపడింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) సూచనలు కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించి ఉండవచ్చని తెలుస్తోంది. విమానాశ్రయాల పునఃప్రారంభంతో ప్రయాణికులు, విమానయాన సంస్థలు ఊపిరి పీల్చుకున్నాయి. నిలిచిపోయిన సర్వీసులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతుండటంతో ప్రయాణాలకు ఊరట లభించింది. నోటామ్ జారీ చేయడం ద్వారా విమానాల రాకపోకలకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని పైలట్లకు, ఇతర సిబ్బందికి అధికారికంగా తెలియజేశారు. దీనితో విమానయాన కార్యకలాపాలు సురక్షితంగా, సజావుగా సాగేందుకు మార్గం సుగమమైంది. దేశ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించి, సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే విమానాశ్రయాలను తిరిగి తెరిచేందుకు అనుమతించినట్లు సమాచారం. ప్రస్తుతానికి, ఈ 32 విమానాశ్రయాల నుంచి పౌర విమాన సేవలు యథావిధిగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

మొదటిపేజీ తరువాయి రంగాల్లో హైదరాబాద్ జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీటితో పాటు రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునికని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణం అన్నారు.

# చార్మినార్ వద్ద 109 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్

తొలిఅడుగు, హైదరాబాద్ : మిస్ వరల్డ్ లో పాల్గొనడానికి వచ్చిన 109 దేశాల కంటెస్టెంట్స్ మంగళవారం నాడు ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాకింగ్ వహిస్తారు. దాదాపు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకునే 109 దేశాల సుందరిమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలుకుతారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తారు. అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ నిర్వహిస్తారు. హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కనహయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కె ఆర్ కాసత్, జాజు పెరల్స్ ఏ హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్ఫోబే వాలే దుకాణాల్లో షాపింగ్ నిర్వహిస్తారు. గాజులు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తారు. అనంతరం సుప్రసిద్ధ చౌమహల్లా ప్యాలెస్ లో ఏర్పాటుచేసే విందుకు హాజరవుతారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు మెహంది వేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు అదేవిధంగా నిజామి సాంప్రదాయ దుస్తులను కూడా ధరించడానికి ఏర్పాటు చేశారు. దీనితోపాటు రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే సినిమాలను ప్రదర్శిస్తారు. చౌమహల్లా ప్యాలెస్ లో నిజాం హ ప్రోగ్రాంహయంలో ఉపయోగించిన యుద్ధ ఆయుధాలు, గృహోపకరణ సామాగ్రి, నిజాం నవాబులు ఉపయోగించిన వివిధ రకాల వస్తువులు, ఓల్డ్ సిటీ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఫోటో ప్రదర్శనలు మిస్ వరల్డ్ కంటెస్టెర్లు తిలకిస్తారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు.





# చల్లని ఐస్‌క్రీం ప్రాణాలతో చెలగాటం

- మియాపూర్ హాఫీజ్ పేట్‌లో విచ్చలవిడిగా ఐస్ క్రీమ్ దందా..!
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు..!
- అటువైపు చూడని ఫుడ్ ఇన్స్పెక్టర్...!
- చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక జనం..!

**చందానగర్ తొలిఅడుగు:**
వేసవి కాలం... ఉక్కపోతలతో ప్రజలు తీవ్ర సతమతం అవుతున్న కాలమిది.. మరో పక్క పాఠశాలలకు వేసవి సెలవులు ఉండడంతో పిల్లలు ఇళ్ళలోనే ఉంటారు. వేసవిలో ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం కోసం చల్లని పదార్థాల వైపు ప్రజలు మొగ్గు చూపుతారు. అందులో ముఖ్యంగా వేసవిలో ఐస్ క్రీంలంటే చిన్నా, పెద్దలు సరదాగా కొనుగోలు చేస్తారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐస్ క్రీం పారర్లకు వెళ్లి కాస్త చల్లబడతారు. అయితే ఇటువంటి ఉపశమనం, సరదాతో వెళ్లే వారిని ఆసరాగా చేసుకొని ఐస్ క్రీం వ్యాపారం అందంగా ఆకట్టుకుంది. రోజు రోజుకు మరింత పెరుగుతున్నాయి. విచ్చలవిడిగా ఓ వైపు ఐస్ క్రీం పారర్లు మరో వైపు తోపుడు బండ్లు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. అందమైన ఐస్ క్రీం దందాతో ప్రజలకు రసాయానాలతో తయారు చేసిన పదార్థాలు అందిస్తూ ఐస్ క్రీం పార్లర్లు దందాను మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగిస్తున్నారు.

చిన్నపిల్లలు తింటారన్న ఆలోచనలేదు ప్రాణాలు పోతాయన్నసోయిలేదు. ఎవరేమైపోతే మాకేంటనే గల్లాపెట్టెలో డబ్బులు పడితే చాలనే ధోరణి యథేచ్ఛగా కల్తీ చేస్తూ బహిరంగంగా మార్కెట్లో అమ్ముతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వేసవి కాలాన్ని అదునుగా చూసుకుని పిల్లల ఆశలను ఆసరగా చేసుకొని.. కాలకూట విషంలాంటి కల్తీ.. ఐస్ క్రీమ్ లు తయారీచేస్తూ.. కలకలం రేపుతున్నారు. చందానగర్ పరిధిలోని మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా క్వాలిటీ ఐస్ క్రీమ్ పేరుతో, అదే లైన్ లోని ప్రశాంత్ నగర్లో టోరోటో పేరుతో మరొకటి , హాఫీజ్ పేట్ ఆదిత్య కాలనీ లో గీతకస్ ఐస్ క్రీమ్ పేరుతో మరో రెండు చోట్ల ఐస్క్రీంలను తయారు చేస్తున్నట్టు తెలిసింది. రకరకాల ఫ్లేవర్ డ్రింక్స్ ను అపరిశుభ్ర నీటిలో పోసి నాసిరకం ఐస్ క్రీమ్ లను తయారు చేస్తున్నారు.

**– రుచికరమైన ఐస్ క్రీం పేరుతో. మార్కెట్ లో విక్రయిస్తూ అమాయకులను ప్రాణాలతో చలగాటం**

కల్తీరాయుళ్ల ఆగడాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు తినే చాక్లెట్లు పెద్దఎత్తున కల్తీ చేస్తున్న ఘటన మరవకముందే పద్మా నగర్ లో ఐస్క్రీమ్ కల్తీ దందా వెలుగులోకి వచ్చింది. ఎలాంటి అనుమతులు లేకుండా నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసి ఇష్టారీతిన తయారు చేస్తున్నట్లు సమాచారం. ఈ పరిధి పోలీస్ సిబ్బంది. –కానీ ఫుడ్ ఇన్స్పెక్టర్, ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ ఐస్ క్రీమ్స్ తయారు చేసి వాటిని రకరకాల బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి పంపుతున్నట్లు తెలుస్తుంది. అనేక కెమికల్ వాడిన పదార్థాలు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు. కాకుండా అనేక విషపూరిత రసాయనాలు కలిపి ఐస్ క్రీమ్ తయారీ చేస్తున్నారు ఈ కేటుగాలు. పరిశ్రమలో అపరిశుభ్రమైన పరిస్థితులు, బోరు నీళ్లతో కనీస ప్రమాణాలు పాటించటంలేదని మండిపడ్డారు స్థానిక జనం. పైగా ఆకర్షణీమైన స్టిక్కర్లను అంటించి, చుట్టూ పక్కల ప్రాంతాలకు వీటిని తరలిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న ఇక్కడ పోలీస్ సిబ్బంది కానీ, అక్కడ ఫుడ్ ఇన్స్పెక్టర్ కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో విఫలమవుతున్నారని ఇట్టే చెప్పవచ్చు. ఇకనైనా ఈ కల్తీ ఐస్ క్రీమ్ ముఠాపై ఉక్కు పాదం మోపి తగు బుద్ధి చెప్పాలని ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీస్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**– వందల సంఖ్యలో తోపుడు బండ్లతో విక్రయాలు.**

ఓ వైపు ఐస్ క్రీం ఫ్యాక్టరీలకు చెందిన వారు తమ సొంత సైకిల్ తోపుడు బండ్లను ఏర్పాటు చేయించి ఐస్ క్రీంలను విక్రయిస్తుండగా మరికొందరు నాలుగు చక్రాల వాహనాల ద్వారా ఆయా ప్రధాన కూడళ్లలో ఉంచి విక్రయాలు చేపడుతూ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో ఐస్ క్రీం పార్లర్లు వెలుస్తున్నప్పుడు ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేసి నాణ్యతను పరిశీలించాలి.. కానీ ఇప్పటికీ ఎక్కడా అటువంటి చర్యలు అధికారులు తీసుకోకపోవడం గమనార్హం. నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోయారనే విమర్శలు ఉన్నాయి. ఐస్ క్రీం వాడకంలో ఎటువంటి పదార్థాలు వాడుతున్నారు.. ఏయే కెమికల్స్ వాడుతున్నారు వాటి వల్ల ఏమైనా అనారోగ్య ఇబ్బందులు ఎదురుకానున్నాయా అని తేల్చాల్సిన అధికారులు ఎక్కడా కన్పించడం లేదు. దీంతో ఇదే అదునుగా భావిస్తున్న ఐస్ క్రీం పార్లర్ల నిర్వాహకులు మరింత స్పీడును పెంచారు. ఇంకో నెల రోజుల వేసవి కాలం ఉండడంతో ఇదే అదునుగా అమ్మకాలను జోరుగా చేపడుతున్నారు.

**– ముప్పు భారీన పడే అవకాశం...!**

ఐస్ క్రీం ల తయారీలలో వాడే వివిధ రసాయానాల వల్ల ముప్పు తప్పదని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎండ వేడిమి నుంచి తాత్కాలిక ఉపశమనం కోసం ఐస్ క్రీంలను కొనుగోలు చేసి తీసుకుంటున్నా.. అందులో వివిద రంగులు పూసి కెమికల్స్ తో కూడిన పదార్థాలు తయారు చేస్తారని పేర్కొంటున్నారు. గతంలో అనేక చోట్ల ఐస్ క్రీం బండ్ల వద్ద కొనుగోలు చేసిన తిన్న వారు అస్వస్థకు గురైన సంఘటనలు నగరంలో అనేక చోట్ల వెలుగులోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అటువంటి ఘటనలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇప్పటికైనా తనిఖీలు చేపట్టి ప్రజల, పిల్లల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని ఐస్ క్రీం పార్లర్లలో తనిఖీలు చేసి నాణ్యమైన పదార్థాలు అందేలా చూడాల్సిన అవసరం ఉంది.








తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



## నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా "ఎమ్మెల్యే పాయం" అడుగులు...!!

– ఎండతీవ్రతలో సైతం, పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం......!!





తొలిఅడుగు, మణుగూరు, మే 12 : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలైన అరుంధతినగర్, సుందరయ్య నగర్, వినాయక నగర్, బాలాజీ నగర్, భగత్‌సింగ్ నగర్ వంటి పలు కాలనీల్లో "సుమారు రూ 20 కోట్ల అంచనావ్యయంతో కూడిన" డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాభివృద్ధి పనుల నిమిత్తమై సంబంధిత మండల శాఖాధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సమన్వయంతో పలు అభివృద్ధిపనుల శంకుస్థాపనలకు శ్రీకారంచుట్టిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రజాసేవకులు

## రైతుల సమస్యలు పరిష్కారం చూపకుండా అందాల పోటీలేలా అని ఖండించిన,బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



తొలిఅడుగు, వైరా, మే 11 : భారతదేశం – పాకిస్తాన్ యుద్ధంలో ఇదొకటి అందాల పోటీలు ఎవరి కోసం ఎందుకోసమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లాకావత గిరిబాబు గారు రాష్ట్ర ప్రభుత్వంపై ఫైరయ్యారు. తెలంగాణ ప్రజలారా ప్రభుత్వ తీరుపై జర ఆలోచించండి. భారతదేశానికి శత్రు దేశం ఐన పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే ఇక్కడ తెలంగాణ లో మాత్రం మిస్ వరల్డ్ (అందా) పోటీలను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈరోజు ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఒకవైపు తెలంగాణ లో విద్యార్థులు అనేక సమస్యలు, ఇబ్బందులు పడుతుంటే, ఇంకోవైపు దేశంలో పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి కి అందాల పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఏంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందాల పోటీల ద్వారా యువతకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు భారతదేశంలో పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్లు ఆర్మీలో వీర మరణం పొందతుంటే ఈ తెలంగాణ రాష్ట్రానికి అందాల పోటీ కావాల్సి వచ్చిందా అంటూ ఆయన ఫైర్ అయ్యారు. ఒక వైపు ఆర్మీ జవాన్లు దేశం కోసం యుద్ధం చేస్తుంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో మిస్ వరల్డ్ అందాల పోటీలు పెట్టడం చాలా సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వంపై అగ్రహం వ్యక్తం చేశారు.భారతదేశంలో ఏం జరుగుతుంది, రాష్ట్రంలో ఏం జరుగుతుంది తెలంగాణ ప్రజలారా ఇకనైనా ఆలోచించండి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించాలని వినతి

తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పొదెం వీరయ్య నాయకత్వంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో, జిల్లాకు ఓ శాశ్వతమైన పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం కీలక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు అందరి కలయికలో, కొత్తగూడెం పట్టణంలోని మంచి రవాణా సౌకర్యాలు కలిగిన ప్రాంతంలో కనీసం రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించాలనే విజ్ఞప్తితో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన నాయకులు గౌరవ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య నేతృత్వంలో, జిల్లా అదనపు కలెక్టర్ కి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, ప్రజలకి మరింత దగ్గరగా ఉండేందుకు, ఈ కార్యాలయం నిర్మాణం అవసరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. ఇది పార్టీ శ్రేణులకే కాదు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి కూడా ఒక మద్దతు చిహ్నంగా నిలవనుందని తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏఎంసీ



తొలిఅడుగుణ ధర్మపురి, మే 12 : వెల్గటూర్ ఉమ్మడి మండలం కొత్తపేట, గుల్లకోట, పాతగుడూర్, రాజారంపల్లి , గోడిశెలపెట్ గ్రామాలలో ,ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోళ్ల విషయంలో రైతలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని,కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని ఆమె అధికారులను కోరారు.

ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి,సంజీవ్,సత్యనారాయణ,ఎ ౼లోజ్ శ్రీనివాస్, శ్రావణ్,మహేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయస్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



తొలిఅడుగు ధర్మపురి, మే 12 : పౌర్ణమి పురస్కరించుకొని వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి వారిని సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గంద్ర శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

– సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



తొలిఅడుగు, హుజురాబాద్, మే 12 : సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉంటుందని ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్యం పొందిన వాళ్లకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన సర్ణం శివకుమార్ అనారోగ్య సమస్యల తో హాస్పిటల్ కి వెళ్లి వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సుమారు 38 వేల రూపాయల విలువచేసే చెక్కును యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ ద్వారా లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని కష్టాల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. లబ్ధిదారులు తమ బాధలను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వివరించగా స్పందించిన వెంకట్ వారికి సీఎంఆర్ ఆఫ్ చెక్కులను అందించడం సంతోషంగా ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అరవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్. ఎన్ఎస్ యు ఐ మాజీ టౌన్ ప్రెసిడెంట్ మోరే అజయ్.ఎన్ ఎస్ యు ఐ నాయకులు అఖిలేష్. బన్నీ. సాయి నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

తొలి వార్తా హరుడు...

నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారియై, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక "ఆదర్శ పాత్రికేయుడు". మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిథి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిథినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను "కలహ భోజనుడు" గా "కలహ ప్రియుడు" గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. "యదార్ధవాది లోక విరోధి". ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రథమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది.మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింప గలుగుతున్నానని చెప్పాడు. పూర్వ కల్పంలో నారదుడు వేదవిదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్ధానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది – ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్షదుడవై నన్ను పొంద గలవు. – నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు. అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునులతోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు. మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి.. వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచగల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్థ కామ మోక్షముల యథార్థ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్యయోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోకహితకారి. వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్థం, ఉత్తరార్థం అని రెండు భాగాలు ఉన్నాయి. పూర్వార్థం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్థంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్పబడింది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.

## సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**– బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు**




తొలిఅడుగు, హుజురాబాద్, మే 12 : సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకొని భేషరతుగా ఆయనకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు సోమవారం రోజున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సోదరులపై అక్రమ కేసులు పెట్టి వారిని మానసికంగా బాధ పెట్టడం తగదు పత్రిక స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వాలే ఇలాంటి సంఘటనలకు పాల్పడి పత్రిక విలువలను కాలరాయడమే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రతి ఒక్క విషయాన్ని స్వేచ్ఛగా వార్తలు రాసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడంలో పత్రికలు కీలక భూమిక పోషిస్తాయి అలాంటి సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పైన ఇలాంటి నోటీసులు ఇవ్వకుండానే అక్రమంగా వారి నివాసంలోకి చొరబడి సోదాలు నిర్వహించడం పత్రిక స్వేచ్ఛను హరించడమే అని మండిపడ్డారు .

## దళిత కుటుంభలతో చెలగాటం ఆడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- **దళితబంధు నిధులు ఎక్కడ మంజూరు చేస్తారా లేదా**
- **ఆర్డర్ కాపీ జారీ చేసి మూడు నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**
- **అప్పుల కుప్పలో దళిత బందు లబ్ధిదారుల కుటుంబాలు**
- **కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు హుజురాబాద్ దళితబంధు బాధితుల ధర్నా**





TELANGANA SCHEDULED CASTES CO-OP DEVELOPMENT CORPORATION
Ltd., 5th Floor, DSS Bhavan, Masab Tank, Hyderabad.

Smt. N. Kshitija, IFS
VC & Managing Director

Lr.No.P1/720/CMDEP/20-21 Dt. 28.01.2025

To
All the District Collector/Chairman,
DSCSCDS Ltd., In the State.

Sir / Madam,

Sub:-TGSCCDC Ltd., Hyderabad – Implementation of Dalit Bandhu Programme – Permitted to take up balance grounding work – Reg.

Ref:- Lr.No.1635/SCP.A1/2024-1, Dt.27.01.2025 of the Principal Secretary to Government, SCD Department.

***

Through the reference cited, the Government has permitted the completion of the grounding process for Dalit Bandhu beneficiaries for whom the full amounts have been sanctioned and released to their bank accounts but still have unutilized balances of Rs.324.75 crores pertaining to (9,937) beneficiaries in their DB Accounts under Dalit Bandhu – I, and Rs.9.88 crores pertaining to (471) beneficiaries in the DB Accounts under Dalit Bandhu – II, due to freezing during MCC for elections.

Therefore, all the District Collectors are requested to take necessary action for the grounding process as per the Annexures enclosed, while strictly adhering to the guidelines of Dalit Bandhu and report compliance to the undersigned.

Encl: (as above)

Yours faithfully
Sd/- N.Kshitija
VC & Managing Director

Executive Officer(Plg.)

Copy submitted to the Principal Secretary to Government, SCDD, Telangana Secretariat, Hyderabad for kind information.
Copy to Executive Director, DSCSCDS Ltd., in the State for necessary action.



తొలిఅడుగు, హుజురాబాద్, మే 12 : గత ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పైలెట్ ప్రాజెక్ట్ హుజురాబాద్ నియోజకవర్గంలోని 18021 కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఖాతాలలో జమ చేయడం జరిగింది మెదటి విడత 5లక్షలు మంజూరు చేసారు రెండవ విడత ప్రక్రియ మొదలు పెట్టె సమయానికి శాసనసభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా నిలిపివేశారు ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారింది నూతన ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి నేటి వరకు దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు పోరాటాలు చేసి చివరికి జనవరి 27 2025 నా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలనీ %ంష% కార్పొరేషన్ %జుణ% నుండి ఆర్డర్ కాపీ జారీ చేసారు జనవరి 29న %మీాజ% ఎన్నికల కోడ్ రావడంతో మళ్ళీ మార్చి 8వ తేదీ వరకు బాధితులు ఇలాంటి కార్యక్రమలు చేయకుండా మార్చి 10 2025 న కరీంనగర్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమనికి వెళ్లి కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది తొందర్లోనే మెదలుపెడతాం అని కలెక్టర్ చెప్పిన నేటి వరకు దళితబంధు పై ఏలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ఈరోజు సుమారు 200మంది లబ్ధిదారులతో కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగడం జరిగింది అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఒక వరం రోజులలో దళితబందు గ్రౌండింగ్ మొదలుపెట్టకపోతే 5200 కుటుంబాలతో హైదరాబాద్ సచివాలయం ముట్టిడికి సాధన సమితి మరియు లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారు అని హెచ్చరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ ఉదయ్ కుమార్ కోమల సౌజన్య సమ్మక్క రజిత కుమార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు-ఇంటి నెంబర్లు ఇవ్వాలి


**– మౌలిక వసతులు మిషన్ భగీరథ పైప్ లైన్-ద్వారా మంచినీరు ఇచ్చి కరెంటు సౌకర్యం కల్పించాలి**




తొలిఅడుగు, జనగామ, మే12 : మోకు కనకా రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి జనగామ : వీరనారి ఐలమ్మ నగర్ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు ప్లాట్ కలిగి ఇల్లు కట్టుకొని కబ్జాలో ఉన్న ప్రతి ఒక్కరికి మున్సిపల్ ద్వారా మోటివేషన్ చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలి గృహలక్ష్మి ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి మిషన్ భగీరథ వాటర్ పైపులు లైన్ ద్వారా మంచినీళ్లు ఇవ్వాలి అని ప్రభుత్వాని కనుక రెడ్డి డిమాండ్ చేశారు సోమవారం జనగామ సిపిఎం పట్టణ కార్యాలయంలో జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మొక్కు కనకరెడ్డి జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మూడో విడత ఇందిరమ్మ లబ్బిదారులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం2012-2013 వ సంవత్సరంలో ఇచ్చిన ఇందిరమ్మ పట్టా లబ్ధిదారులకు 5 లక్షల రుణం గృహలక్ష్మి ద్వారా ప్రత్యేక అవకాశం కల్పించి ఇవ్వాలని అన్నారు లేకపోతే లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళనలో చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య ఎండి గౌసియా ఏనుగుల కమల బండ సౌందర్య మున్సిపట్ల జయ ఎర్ర రజిత పద్మ జ్యోతి మల్లేష్ కవిత సుజాత చింతల శ్రీలత అంజమ్మ రజిత కొన్నే శాంత కచ్చ గళ్ళ వెంకటేష్ మాదాసి సుధాకర్ బాలస్వామి పాల్వాయి పద్మ మమత తదితరులు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మదన్లాల్

తొలి అడుగు మే 12 : ఏన్కూర్ మండలం పైనంపల్లి తండా దారావత్ లక్ష్మ కుమారుడు వివాహానికి హాజరైన వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ మాజీ ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ హరి సింగ్ టిఆర్ఎస్ నాయకులు ధరావత్ సీతయ్య కమ్మ కోటేశ్వరావు మధుసూదన్ రావు రెడ్డబోయిన లక్ష్మణరావు నల్లమల హరీష్ మంగ్య నాయక్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు




## అక్రమ అరెస్టులను ఖండించండి అందాల పోటీలను రద్దు చేయాలి

**- మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎర్రి అహల్య ఎండి షబానా**




తొలిఅడుగు, జనగామ, మే12 : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులను ఖండించాలని అందాల పోటీలు రద్దు చేయాలని జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య ఎండి షబానా పాల్గొని మాట్లాడారు నిన్న హైదరాబాదులో 12 5 2005 రోజున అందాల పోటీలను రద్దు చేయాలని ఐద్వా మరియు ఇతర మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తే అక్రమంగా అరెస్టులు చేశారని ఈ అరెస్టులను మహిళలు మహిళ అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలన్నారు ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిస్ వరల్డ్ అందాల పోటీల వల్ల దేశానికి పేరు ప్రఖ్యాతులు వస్తాయని జాతీయ అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరిస్తాయని గొప్పలు చెబుతున్నాయి అన్నారు దేశానికి పేరు ప్రఖ్యాతలు కాదు దేశ భారత్ పేరు ప్రతిష్టలు దిగజారుతాయి అన్నారు ఇండియా పాకిస్తాన్ యుద్ధం జరుగుతుందని ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లను రద్దు చేశారని అందాల పోటీలు ఎందుకు రద్దు చేయకూడదు అన్నారు.

## భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవనికి మంత్రి దామోదర్ రాక



తొలిఅడుగు, టేక్మాల్, మే 12 : బొడ్మాట్ పల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణోత్సవని కి 14–5–2025నాడు రావాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహా కు గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్ప, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి విట్టల్, కార్యదర్శి దాకయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు ముద్దాపురం రవి, తలారి అవినాష్, బాలరాజ్, భవాని అంజయ్య, గోపాల్, శ్రావణ్, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా...

**- మే 20 న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి...**
**- సిఐటియు ఆధ్వర్యంలో బిటిపిఎస్ సిఈ బిచ్చన్న కు సమ్మె నోటీస్...**

తొలిఅడుగు, మణుగూరు మే 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ ల రద్దు కు వ్యతిరేకంగా మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక,రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు.సామాన్యులపై భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు స్వదేశీ,విదేశీ సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతుందని మండిపడ్డారు.మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ తదితర నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆయన అన్నారు. ఉపాధి,నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి, అసమానతలు,ఆరోగ్య రక్షణ వంటి కనీస సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనది ఆయన ఆరోపించారు.ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న కార్మిక,ఉద్యోగ ప్రజాసంఘాలపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన మండిపడ్డారు.కేంద్ర బడ్జెట్లో సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి,సామాన్యులపై భారాలు విధిస్తూ కార్పొరేట్ సంస్థల సంపన్నులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆయన ఆరోపించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,సంఘటిత,అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలని,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత,అసంఘటిత కార్మికులు అత్యధికంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు,నైనారపు నాగేశ్వరరావు,గడిదేశి మోహన్ రావు, అల్లి సుధాకర్ ఆర్ శ్రీను,సాంబయ్య, ఎగ్గడి రవి. శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో బుద్ధ జయంతి వేడుకలు

**బౌద్ధ జయంతి సందర్భంగా మొక్కని నాటి నిరుపేద వృద్ధునికి పండ్లు అందించిన బౌద్ధ అభిమానులు**



తొలిఅడుగు, మణుగూరు, మే 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మే 12 బుద్ధ జయంతి వేడుకలను మణుగూరులో బౌద్ధ అభిమానులు ఘనంగా నిర్వహించారు.సోమవారం ఉదయం కె సి హెచ్ పి రైల్వే గ్యారేజ్ ఆవరణంలో మొక్కలు నాటి నిరుపేద వృద్ధులకు మామిడి పండ్లు అందజేశారు.ఈ సందర్భంగా మణుగూరు ఏరియా బౌద్ధ అభిమాన సంఘం సమన్వయకర్త ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ బౌద్ధం సామాజిక చైతన్యానికి ప్రతీక అని ప్రకృతి పర్యావరణ రక్షణలో భాగంగా మొక్కలు నాటుతూ బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చేస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సామాజిక స్పృహతో శాస్త్రీయ దృక్పథం వైపు ప్రయాణం చేయడం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు అలాగే మే12 వ తేదీన డా.బి.ఆర్.అంబేద్కర్ బీబీసీ లో బౌద్ధంపై ప్రసంగించిన రోజునీ కూడా ఆయన గుర్తు చేశారు.భారతీయులు బౌద్ధ మతం స్వీకరించడంలో అన్యమతం స్వీకరిస్తున్నామని అనుకొనుట పొరపాటు.బౌద్ధ మతం "భారతీయ మతం" ఆ మతంలోని విశిష్టతను మనం అందుకోలేక పోయాం.దానినే ఇతర దేశాలు అందుకొని పురోగమించినవి.నేనెందుకు బౌద్ధాన్ని కోరుకుంటున్నానంటే బౌద్ధం ఏ యితర మతము యివ్వని మూడు ధర్మ సూత్రాలను ప్రసాదించిందనీ. ఇతర మతాలన్నీ దేవుడు, ఆత్మ, మరియు పరలోకము గురించి ఆందోళన చెందుతుంటాయి. బౌద్ధం ప్రజ్ఞ, శీల, సమత, కరుణలను ప్రబోధిస్తుంది. అంటే అజ్ఞానాన్ని ,హింసను, అసమానతను బౌద్ధం నిర్ద్వందంగా తిరస్కరిస్తుంది. ఈ భూమి మీద మానవుడు సుఖంగా, సంతోషంగా జీవించటానికి కావలసినవి ప్రజ్ఞ, కరుణ, సమతలు మాత్రమే.ఈ మూడు ధర్మ సూత్రాలు నన్నెంతగానో ఆకర్షించాయి. ఈ మూడు ధార్మిక సూత్రాలు ప్రపంచాన్ని కూడా ఆకర్షించాలి. దేవుడు గాని, ఆత్మ గాని సమాజాన్ని రక్షించలేవు.ఈ బౌద్ధ భూమిపై బౌద్ధం ప్రచారంలో లేకుండా బౌద్ధ ఆలోచనలతో కూడిన రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తూ బౌద్ధ చరిత్రను ప్రజల నుండి దూరం చేయడం చాలా బాధాకరం అన్నారు.ఈ దేశానికి బౌద్ధ ఆలోచనలతో కూడిన ప్రయాణం ఎంతో అవసరం ప్రతి ఒక్కరూ బౌద్ధ చరిత్ర తెలుసుకొని ఆచరించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా బౌద్ధ అభిమాన సంఘ సభ్యులు ఏ. మంగీలాల్, వి శంకర్, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, వై శంకర్, ఎం గురు ప్రసాద్, రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో 20 కోట్ల అంచన ఖర్చుతో నూతనంగా నిర్మించనున్న పలు సిసి రోడ్లకు, డ్రైనేజ్ లకు శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**- మునిపాలిటీ కమీషనర్ ప్రసాద రావు**







తొలిఅడుగు, మణుగూరు, మే 12 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని అరుంధతి నగర్, సుందరయ్య నగర్, వినాయక నగర్, బాలాజీ నగర్, భగత్ సింగ్ నగర్ లో 20 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీలు, సీసీ రోడ్లకు, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాల అభివృద్ధికీ కట్టుబడి ఉన్నది గ్రామాల్లో మున్సిపాలిటీలో కనీస సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక నిధులు మంజూరు చేయించి పినపాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పినపాక నియోజకవర్గ సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు.ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టీ.ప్రసాదరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.సత్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, తరుణ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

తొలిఅడుగు, గజ్వేల్, మే 12 : అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.ఎం.వో .డాక్టర్ రాము గారు మాట్లాడుతూ నర్సుల సేవలు చాలా ప్రధానమైనవని రోగులకు ఒక తల్లిగా ఒక చెల్లిగా ఒక అక్కగా ,రోగిని చీదరించుకోకుండా, వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, నిస్వార్థ సేవతో ఆప్త మిత్రులుగా సేవలందించుటలో ఆదర్శప్రాయులని కొని అడిగారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల డాక్టర్ డాక్టర్ అనిత డీజిఓ సూర్య ప్రకాష్ అనిస్టేసియా నర్సింగ్ సూపర్డెంట్ స్వరూప రాణి సువర్ణ ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి మోహన్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మహారాజ్ భాను హెడ్ నర్సెస్ విజయలక్ష్మి నిర్మల జగదాంబ వకుళాదేవి నర్సింగ్ ఆఫీసర్స్ రాజేశ్వరి స్వాతి, శారద ,శశికళ, షాహిన్, రాజేష్, మేరి పుష్పలతా, నజీర్. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలత, జోసఫ్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎక్రే టెక్నీషియన్ జావీద్ మరియు వైద్య సిబ్బంది పారామెడికల్ స్టాఫ్ శానిటేషన్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.




## భూ భారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం...

– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తొలి అడుగు, షాద్ నగర్, మే 12 : ఈ రోజు ఉదయం కొందుర్గ్ మండలంలోని అగిర్యాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి రద్దు చేసి భూభారతితో అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. రెవెన్యూ సదస్సు లో భూ సమస్య ఉంటే దరఖాస్తులు సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, కొందూర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు అంజి రెడ్డి,మల్లేష్ గౌడ్, నాయకులు సీతారాం , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ ని ఆశీర్వదించిన ఈటల రాజేందర్..



– శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్..

తొలి అడుగు, షాద్ నగర్, మే 12 : ప్రజల్లో సేవా పథంలో తనదైన ముద్ర వేస్తున్న బీజేపీ యువ నాయకుడు, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా, బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య నేతృత్వంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు, బీజేపీ ముఖ్య నేత ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ప్రశాంత్ ముదిరాజ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ప్రజల్లోకి నడిచే నాయకుడు, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే యువతలో రోల్ మోడల్ అంటూ ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వచనాలు అందించారు..

# విద్యార్థులకు అభినందన కార్యక్రమం

తొలిఅడుగు, ధర్మారం, మే 12 : ధర్మారం మండలంలోని మొట్టమొదటిసారిగా ధర్మారం మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 500 పైన మార్కులు సాధించిన ప్రతి విద్యార్థి విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు,కొలుముల దామోదర్ యాదవ్ ఎన్ఆర్ఐ గారు అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



**ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి బాటలు**

ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి బాటలని ఎస్సెస్సి 2025 ఫలితాలే అందుకు నిదర్శనం అని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ ధర్మారం మండలంలో 2025 ఎస్సెస్సి ఫలితాల్లో మండల పరిధిలోని పాఠశాలలు 98శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించిందన్నారు. మండలం మొత్తం లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ముప్పై ఆరు మంది విద్యార్థులు ఐదు వందలకు పైగా మార్కులను సాధించటం గర్వకారణం అని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు నైపుణ్యంతో కూడిన విద్య అందిస్తున్నారని, విశేష అనుభవంతో పనిచేస్తున్నారని తెల్పుటకు ఈ ఫలితాలే ఉదాహరణ అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు తమ తమ గ్రామాల్లోని విద్యార్థుల్ని ప్రభుత్వ పాఠశాల్లోనే చదివించేలా ప్రోత్సాహించాలని కోరారు. ఈ సందర్భంలో కొలుముల దామోదర్ యాదవ్ %చీ=×% కెనడా వారు ఐదు వందల మార్కులకు పైన సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంతో పాటు ధర్మారం మండలంలో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కొలుముల దామోదర్ ఫౌండేషన్ నిర్వాహకులకు ధన్యవాదములు తెలిపారు. ముఖ్య అతిథి పోతు ప్రభాకర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ తో పాటు ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన ముప్పై ఆరు మంది విద్యార్థుల తల్లిదండ్రులను శాలువా, మొమోంటో లతో సన్మానించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువా, మెమంటో లతో ఘనంగా సన్మానించుట జరిగింది.ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా పత్తిపాక ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి పోతు ప్రభాకర్,కొలుముల ఫౌండేషన్ ఇంచార్జి వేల్పుల నాగరాజు,మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరవేణి రాజకుమార్, కేజీబివి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, రామన్న, సత్యం,వసంత, మాలతి, విఠల్, అరుణ,విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనగా సన్మాన కార్యక్రమం అనంతరం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు కొలువుల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా గారికి ధన్యవాదములు తెలిపారు.






## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామి జన్మదిన వేడుకలు...



తొలిఅడుగు, జనగామ, మే12 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమురవెల్లి మాజీ దేవస్థాన చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 45 ఏళ్ల పై నుండి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని,పార్టీకి అనేక సేవలు అందించారని కొనియాడారు.ఇలాగే పార్టీకి మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి,మాజీ ఎంపీటీసీ భూక్యా కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి మాఫియాకు అడ్డే లేదు....

- వంటిమామిడి గ్రామ శివారులో అక్రమ మట్టి దందా..








తొలిఅడుగు, గజ్వేల్, మే 12 : మట్టి మాఫియాకు అడ్డు అదుపూ లేకుండా పోతుంది రాత్రి వేళలో కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు. ములుగు మండలంలోనీ ఒంటిమామిడి గ్రామ శివారులో అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ వేల రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతుంది. ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారు.అనేక రకాలుగా ఈ మట్టిని ఉపయోగిస్తుంటారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర డబ్బులు దండుకుంటున్నారు. రైతులకు ఒక ట్రిప్పుకు ఎంతో కొద్దిగా చెల్లించి.. సామాన్యుల చెంత రూ.3000ల నుంచి 5000 వరకు పైసలు కాజేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మట్టి మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ములుగు మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా నడపడం అధికారులకు ఏపాటు అందుతున్నాయో దీనికి నిదర్శనం అని స్థానికులు చెబుతున్నారు.ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.లక్షల విలువైన మట్టిని తరలిస్తుండటం గమనార్హం.. ఇంక మీదట ఐనా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

## టెస్టుల్లో కింగ్ కోహ్లీ రికార్డులివే..

తొలిఅడుగు, టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఇది కోహ్లీ అభిమానులతో పాటు సగటు క్రికెట్ ఫ్యాన్స్ ను షాక్ కు గురి చేసింది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న రూమర్లను నిజం చేస్తూ టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికాడు. తన రిటైర్మెంట్ గురించి విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో తెలియజేశాడు. ‘ సుమారు 14 ఏళ్ల క్రితం మొదటిసారి వైట్ జెర్సీ ధరించాను. ఈ ఫార్మాట్ లో నేను ఇంతకాలం కొనసాగుతానని అసలూ ఊహించలేదు. టెస్ట్ క్రికెట్ ఆడడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. నాకెన్నో పరీక్షలు పెట్టి పాఠాలు నేర్పించింది. ఈ ఫార్మాట్ తో నాకెన్నో మధురమైన జ్ఞాపకాలు, అనుభవాలు ఉన్నాయి. అలాంటి ఈ టెస్ట్ క్రికెట్ ను వదిలేయడమనేది చిన్న విషయం కాదు. కానీ నా నిర్ణయం సరైందనే అనిపిస్తోంది. టెస్ట్ క్రికెట్ కు నేను ఎంతో చేశాను. అలాగే నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీన్ని నుంచి తప్పుకుంటున్నా. ప్రేమతో ఇక సైనింగ్ ఆఫ్’ అని కోహ్లీ తన రిటైర్మెంట్ సందేశంలో పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు 123 టెస్టుల్లో 46.9 సగటుతో 9230 పరుగులు సాధించాడు. ఇందులో 30 సెంచరీలు 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 254 నాటౌట్. ఈ ఫార్మాట్ లో కోహ్లీ మరో 770 పరుగులు చేసి ఉంటే 10 వేల పరుగులు మైలురాయిని చేరుకునే వాడు. టెస్ట్ క్రికెట్ లో ఇప్పటివరకు మొత్తం ముగ్గురు భారతీయ క్రికెటర్లు మాత్రమే 10వేల పరుగుల మైలురాయిని అందుకున్నారు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ ఈ జాబితాలో ఉన్నారు. కోహ్లీ కూడా ఈ జాబితాలో చేరుతాడని క్రికెట్ అభిమానులు భావించారు. కానీ అంతకు ముందే కింగ్ రిటైర్మెంట్ ప్రకటించాడు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా 2014లో అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 115, రెండవ ఇన్నింగ్స్‌లో 141 పరుగులు సాధించాడు. భారత్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా, కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు సాధించిన భారత ఆటగాడిగా నిలిచాడు. 2014 నుంచి 2022 వరకు టెస్ట్ కెప్టెన్‌గా ఉన్నకింగ్ కోహ్లీ 68 మ్యాచ్‌లకు నాయకత్వం వహించాడు. ఇందులో 40 విజయాలు, 17 ఓటములు ఉన్నాయి. అతని విజయాల శాతం 58.82గా ఉంది. 2016లో ముంబైలోని వాంఖడే వేదికగా ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో కోహ్లీ (235 పరుగులు), జయంత్ యాదవ్ (104 పరుగులు) కలిసి ఎనిమిదో వికెట్‌కు 241 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇది భారత టెస్ట్ చరిత్రలో అత్యధిక ఎనిమిదో వికెట్ భాగస్వామ్యం.




## రోహిత్ బాటలోనే విరాట్.. టెస్టులకు గుడ్ బై




తొలిఅడుగు, రోహిత్ శర్మ బాటలోనే టెస్టు క్రికెట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించాడు స్టార్ క్రికెటర్ కోహ్లీ. ఇంగ్లాండ్ పర్యటనకు తనను ఎంపిక చేయొద్దని బీసీసీఐకి ముందుగానే సమాచారమిచ్చిన కోహ్లీ తాజాగా తన రిటైర్మెంట్‌ను అధికారికంగా ప్రకటించాడు. ఈ సమయంలో రిటైర్మెంట్ వద్దని బీసీసీఐ వారించినప్పటికీ.. కోహ్లీ పట్టించుకోలేదని తెలుస్తోంది. బ్రేకింగ్ న్యూస్ వచ్చింది. ఇంగ్లండ్ టూర్‌కు ముందు టెస్టులకు కింగ్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన నాల్గవ ఆటగాడిగా కోహ్లీ రిటైర్ అయ్యాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ తర్వాత టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసింది కోహ్లీనే. 2011లో భారతదేశం వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన రెండు నెలల తర్వాత, అతను జమైకాలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. 2025 జనవరిలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నూతన సంవత్సర టెస్ట్ సందర్భంగా అతను ఈ ఫార్మాట్‌లో చివరిసారిగా కనిపించాడు. 123 టెస్టుల్లో కోహ్లీ 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించాడు. వాటిలో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు %-% 254 నాటౌట్. 2019లో దక్షిణాఫ్రికాతో పుణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఈ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. “14 ఏళ్ల క్రితం మొదటిసారి టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా. ఈ ఫార్మాట్ నన్ను ఇంత ముందుకు నడిపిస్తుందని ఊహించలేదు. ఇది నాకు పరీక్షలు పెట్టి.. మంచి ప్లేయర్‌గా తీర్చిదిద్దింది. జీవితానికి సరిపడినన్ని లెసన్స్ నేర్పించింది. వైట్ జెర్సీలో ఆడటం నా మనసుకు ఎప్పుడూ ప్రత్యేకమే. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి. అలాంటి ఈ ఫార్మాట్‌ను వదిలేయడం మామూలు విషయం కాదు. అయినే ఈ నిర్ణయం మంచిదిగానే అనిపిస్తుంది.